# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

*44 - సిలువ మీద యేసు*

(JESUS ON THE CROSS)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి -
రంగులు వేయండి

**Bible Stories for Children
to Read and Color**

## 44 - సిలువ మీద యేసు

(JESUS ON THE CROSS)



## *44 - సిలువ మీద యేసు*

(JESUS ON THE CROSS)

*యోహాను 19:17-37*

మనమందరము అనేక సిలువలను చూచియున్నాము. దేవాలయములోని బలిపీఠముమీద మరియు దేవాలయముబయట శిఖరములమీద సిలువలు ఉండుట చూస్తాము. కొంతమంది మెడలచూట్టూ సిలువ హారములు ధరించుట చూస్తాము. దీనియొక్క అర్ధమేమి? యేసును గురించియు మరియు ఆయన సిలువను గురించియు ఆలోచించుటకు ఇది సహాయము చేయుచున్నది. సిలువమీద యేసు ఎందుకు ఉంచబడ్డాడు. ఆయన ఒక దోపిడి దొంగ లేక ఒక హంతకుడా? కాదు. యేసు ఏ పాపము చేయలేదు. ఆ రోజులలో కేవలము దొంగలకు మాత్రమే సిలువ శిక్ష విధించేవారు. అది చాలా భయంకరమైన మరియు కౄరమైన మరణము. యేసు మనలను ప్రేమించినాడు కనుక ఆయన ఆ సిలువకు మేకులతో కొట్టబడుటకు తనను తాను అప్పగించుకున్నాడు. నీవు నేను అనేక తప్పులు చేసియున్నాము కనుక దేవుడు మనలను శిక్షించవలసియున్నది. కాని దేవుడు మనలను ప్రేమించినాడు కనుక ఆయన మనలను శిక్షించుటకు ఇష్టపడలేదు. శిలువమీద మరణించుట ద్వారా యేసు మనపాపములకు బదులుగా శిక్షను అనుభవించెను. యేసు ప్రేమ ఎంత ఉన్నతమైనదో ఇది తెలుపుచున్నది. నీకొరకు ఆయన చనిపోయెను.

ప్రార్థన

యేసూ! నీగురించి నాకు మరింతగా నేర్పుము. నీవు నాయెడల ఎంతో దయచూపినావు. నాకొరకై సిలువ మ్రానుపై మేకులతో కొట్టబడి నన్ను రక్షించుటకు నీవు మరణించినావని నమ్ముచున్నాను. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

1 యోహాను 1:7

"...ఆయన కుమారుడైన యేసురక్తము ప్రతిపాపమునుండి మనలను పవిత్రులునుగా చేయును."

# సీతాకోక చిలుక



గొంగళిపురుగు తన జీవిత అంత్యదశలో సీతాకోక చిలుకగా మారుటకు సిద్ధపడి ఒక చెట్టు కొమ్మకు చేరుకొని వ్రేలాడే ప్యూపాగా గూడుకట్టి అందులో ఉండును. అందులో గొంగళి పురుగు చనిపోయి సీతాకోక చిలుక జన్మించును.

యేసు మనలను మన పాపములనుండి రక్షించుటకు ఆయన శిలువ మ్రానుపై మరణించవలసి యున్నది. మనము పొందవలసిన శిక్షను ఆయన భరించినాడు.

## 1 యోహాను 4:9-11

9మనం కుమారుని ద్వారా
జీవించాలని దేవుడు తన ఒక్కగానొక్క కుమారుణ్ణి
ఈ ప్రపంచంలోకి పంపి తన ప్రేమను మనకు వెల్లడి
చేసాడు. 10"మనం, ఆయన్ని ప్రేమిస్తున్నందుకు
ఆయన ఈ పని చెయ్యలేదు. ఆయన మనల్ని ప్రేమిస్తు
న్నాడు కనుక, మన ప్రాయశ్చిత్తానికి బలిగా తన
కుమారుణ్ణి పంపాడు." ఇదే ప్రేమ.
11ప్రియ మిత్రులారా! దేవుడు మనల్ని యింతగా
ప్రేమించాడు కనుక మనం కూడా పరస్పరం ప్రేమతో
ఉండాలి. 12దేవుణ్ణి ఎవ్వరూ చూడలేదు. మనం పర
స్పరం ప్రేమతో ఉంటే దేవుడు మనలో నివసిస్తాడు.
ఆయన ప్రేమ మనలో పరిపూర్ణత చెందుతుంది.

Translated by CLCI Bible College - Nidubrolu